ప్రజారంజక పాలనకు నీరాజనం : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజారంజక సంక్షేమ పాలన కారణంగా ప్రతి గడపలోను స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోగల లఖందిడ్డి పంచాయతీ మూలపేట గ్రామంలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గడపలో ఎదురొచ్చి తనకు స్వాగతాలు పలకడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దేలేదని మళ్ళీ ఎన్నికల్లో ఇదే ప్రభుత్వం రావాలంటూ కోరడం అభినందనీయమన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ బేధాల్లేకుండా సంక్షేమాన్ని పారదర్శకంగా అందిస్తున్న కారణంగా ప్రజలు ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీలు దుక్క రామక్రిష్ణ స్థానిక సర్పంచ్ బమ్మిడి గణపతి, జిల్లా రైతు భరోసా అద్వజకి కమిటి సభ్యులు కవిటి రామరాజు, కాళ్ళ సంజీవరావు, సచివాలయ కన్వీనర్లు ఇన్‌చార్జీ గడ్డవలస నాగభూషణరావు, బమ్మిడి శ్రీరాములు, నేతింటి అప్పలస్వామి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలోగల అంగన్వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలను దువ్వాడ పరిశీలించారు.

విభజన హామీలు, ప్రత్యేక హోదా సాధన కోసం బస్సు యాత్ర

విశాలాంధ్ర-పలాస : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రత్యేక హోదా ఆంధ్రాకు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర విద్యార్థి యువజన సంఘాలు చేపడుతున్నారని, ఈ బస్సు యాత్రను జయప్రధం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కె.మోహనరావు, వి.మాధవరావు, సి.హెచ్. వేణుగోపాల్‌లు కోరారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయకుండా అన్యాయం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన పోయి కేంద్ర ప్రభుత్వం చేసినట్టు వింటూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. విభజన వలన జరిగిన నష్టం భర్తీ కావాలంటే ప్రత్యేక హోదా సాధనకై మరో పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న బస్సుయాత్ర 4వ తేదీన కాశీబుగ్గ పాతబస్టాండ్ వద్దకు చేరుతుందని, బస్టాండ్‌వద్ద జరిగే సభలో విద్యార్థులు, యువజనులు, కార్మికులు, మేధావులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎన్.గణపతి, బి.రవిలు ఉన్నారు.

గొర్లపాడు గ్రామంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని గొర్లపాడు గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దాసరి రాజు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు తిప్పన దుర్యోధన రెడ్డి, బైపల్లి ఈశ్వర్ రావు, జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శినాగుల హరి బెహరా చేతుల మీదుగా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల10 వ తేదీ నుండి జరగబోయే కీయాశీలక సభ్యత్వం కోసం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు, జాయింట్ సెక్రెటరీలు మాట్లాడుతూ ఈ క్రియాశీలక సభ్యత్వం విజయ వంతం చేయాలని, ప్రతీ మండల స్థాయిలో, గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఈ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ బాధ్యతగా ముందుకు తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కంచిలి మండల జెడ్పీటీసీ అభ్యర్థి డొక్కరి ఈశ్వర్ రావు, శ్రీకాకుళం జిల్లా జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు క్రాంతి కుమార్, దివాకర్, నియోజక వర్గ ఐటీ కోఆర్డినేటర్ కాళ్ళ దాలయ్యా, మున్సిపాలిటీ 10 వ వార్డు ఇంఛార్జి రోకళ్ళ భాస్కర్,ఎంపీటీసీ అభ్యర్థులు తలగాన సుశీల, కుర్మారావు,కుసుంపురం సర్పంచ్ అభ్యర్థి అంగ సురేష్, దుంగు భాస్కర్, ప్రదీప్, శంకర్, వేణు, మన్మధ, రాజశేఖర్, రామ్మూర్తి, డిల్లేష్, రామకృష్ణ మిన్నారావు, హరి, ప్రదీప్, ప్రవీణ్, సురేష్, శ్యామ్, దుర్యోధన, మోహన్, గొర్లెపాడు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగుల మందు షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని చిలకపాలెం జంక్షన్ లో మీ శ్రీ భవాని గిరీష్ ఎంటర్ప్రైజెస్ ఎరువులు విత్తనాలు పురుగుల మందుల షాపులో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేశారు. 42,698 విలువ గల 13.6 కిలోల 21.8 లీటర్ల పురుగు మందులను తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు విక్రయించరాదని విజిలెన్స్ అధికారులు షాపు యజమానినీ ఆదేశించారు. అమ్మకపు స్టాకు రిజిస్టర్ లో తేడా ఉండడంతో ఈ నిర్ణయాన్ని అధికారులు తీసుకున్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ బి.సింహాచలం, మండల వ్యవసాయ అధికారి వై.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వర్ వెళ్లి పింఛను అందించిన వలంటీర్

విశాలాంధ్ర-ఆమదాలవలస : పట్టణ పరిధిలోని 4వ వార్డుకు కొసింవలసకు చెందిన వార్డు వాలంటీర్ గుజ్జల నరసమ్మ శుక్రవారం ఒడిశాలోని భువనేశ్వర్ వెళ్లి వృద్ధురాలికి పింఛను అందించింది. గ్రామానికి చెందిన వృద్ధురాలు గొర్రెల చిన్నమ్మడు (82) కుటుంబ కారణాలవల్ల భువనేశ్వర్లోని తన కుమార్తె రాములమ్మ ఇంటికి వెళ్ళిపోయింది. దీంతో డిసెంబర్ 2022 నెల పెన్షన్ తీసుకోలేక ప్రభుత్వానికి తిరిగి వెనకకు జమచేయడం జరిగింది. ఈ పరిస్థితుల్లో చిన్నమ్మడు పోషణకు ఆర్థికంగా ఇబ్బంది కలగడంతో వాలంటీర్ నరసమ్మ పెద్దమనసుతో తన స్వంత ఖర్చులతో భువనేశ్వర్ వెళ్లి పింఛను అందించింది. ఈ సంద ర్భంగా వాలంటీర్ సేవకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, సచివాలయం సిబ్బంది అభినందించారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమాన్ని చేరువ చేసేందుకు చేస్తున్న ప్రయత్నంలో కొందరు వాలంటీర్లు చేస్తున్న ఇటువంటి కృషి సర్వత్రా అభినందనీయమనే చెప్పవచ్చు.

వైసీపీని బలోపేతం చేయడానికే గ్రామ సచివాలయం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడిభీమవరం గ్రామంలో రణస్థలం మండల సచివాలయం కన్వీనర్లు, గృహ సారధుల శిక్షణ, అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పాల్గొన్నారు. మాట్లాడుతూ మనం ఎంతో అభివృద్ధి చేశామని ఆ అభివృద్ధిని, సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని ప్రతి గ్రామ సచివాలయానికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముగ్గురు కన్వీనర్లను నియమించారని వీరిలో ఇద్దరు పురుషులు ఒకరు మహిళ ఉన్నారని, ప్రతి ఇంటికి ఇద్దరు గృహ సారథులు ఉంటారని, నియమించబడిన కన్వీనర్లు, గృహ సారథులు 15 రోజుల వ్యవధిలో అన్ని కుటుంబాలను కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ లంకలపల్లి వెంకటరత్నం ప్రసాద్, జడ్పీటీసీ టొంపల సీతారాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు,మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహంతి పెద్దరామునాయుడు, మండల జగనన్న సచివాలయం కన్వీనర్ అండ్ గృహసారథుల మండల ఇంచార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి బుజ్జి, మైలపల్లి కామరాజు, సర్పంచ్‌ల సంఘం, ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, పైడిభీమవరం గ్రామ పంచాయతీ ఎంపీటీసీలు, వైస్ సర్పంచ్, నాయకులు, రణస్థలం మండలం సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శాంతి పరామర్శ

విశాలాంధ్ర-హిరమండలం : మండలం లోని సుభలయ ఆర్ అండ్ ఆర్ కోలనీ సమీపంలో ఇటీవల జరిగిన రహదారి ప్రమాదంలో హిరమండలం మండలం లంకగుడ్డి గూడ గిరిజన గ్రామస్థులు సవర కురమయ్య, కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయితీ పెద్దరాజపురం గిరిజన గ్రామస్తులు సవర జోగారావులు మరణించారు. పాతపట్నం నియోజక వర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి లంకగుడ్డి గూడ మరియు పెద్దరాజపురం గ్రామాల్లోని మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం కలిసి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎ ఎం సి చైర్మన్ గోగుల వర ప్రసాద్ రావు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

పలు సచివాలయాలను పీవో నవ్య తనిఖీ

విశాలాంధ్ర-కొత్తూరు : గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సక్రమంగా రికార్డుల నిర్వహణ చేయాలని ఐటీడీఏ పీవో నవ్య అన్నారు. శుక్రవారం ఆమె మండలం మెట్టూరు బిట్1, మెట్టూరు బిట్-2, మెట్టూరు బిట్-3 గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది తప్పనిసరిగా ఏకరూపు దుస్తులను ధరించాలని ఆదేశించారు. సిబ్బంది హాజరుపట్టి ప్రకారం విధులకు ఎంతమంది వచ్చారన్న విషయాన్ని పరిశీలించారు. అనంతరం పారాపురం గ్రామంలో గల పిహెచ్‌సీ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలని పీవో నవ్య సిబ్బందికి సూచించారు.

ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాలకృష్ణ

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు ఇన్‌ఛార్జి తహసీల్దార్ గా కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణకు బాధ్యతలను అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన పి.బాల బదిలీపై జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఇన్‌చార్జి తహసీల్దార్‌గా డిటి బాలకృష్ణ వ్యవహరిస్తారని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి

విశాలాంధ్ర-సోంపేట : ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, జగనన్న కాలనీ ఇళ్లు త్వరితగతిన వేగవంతంగా పనులు చేపట్టాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈ మేరకు శుక్రవారం మండల అభివృద్ధి అధికారి బెందాళం వెంకటరమణ, మండల ఇంజనీరింగ్ అధికారి కె.రమేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల్లో జరుగుతున్న నిర్మాణాల గూర్చి సమీక్షించారు. నిర్మాణాల్లో ఎటువంటి జాప్యానికి తావు లేకుండా పనులు మరింత వేగవంతం చేయాలని కోరారు.

ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి

విశాలాంధ్ర-జలుమూరు : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు వైద్య బృందం కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి సూచించారు. గురువారం జలుమూరు మండలం అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. గర్భిణీలు, చిన్నారుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవం సురక్షితమన్నారు.

రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయానికి సీఎం శ్రీకారం

- విదేశాలలో ఉన్నత విద్యకు ప్రభుత్వం చర్యలు
- కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 213 మంది విద్యార్థులకు రూ.19.95 కోట్లను నేడు జమ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఒకరికి రూ.35 లక్షలు జమ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం తొలి విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా బుధవారం ప్రారంభించారు. బటన్ నొక్కి 213 మంది విద్యార్థుల ఖాతాల్లో రూ.19.95 కోట్లను జమ చేశారు. జిల్లా నుండి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, మాజీ కేంద్ర మంత్రి డా. కిల్లి కృపారాణి, బి.సి. కార్పొరేషన్ ఈ.డి ఆర్.గడ్డెమ్మతో కలసి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో గల టాప్ 200 విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఇతర కోర్సులలో విద్యను అభ్యసించే వారికి శత శాతం ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 213 మంది విద్యార్థులకు దాదాపు రూ.20 కోట్లు మొదటి విడతగా విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఐదుగురిని అర్హులుగా ఎంపిక చేసి, అందులో ఒకరైన చదువుల సింధూజకు మొదటి విడతగా రూ.35 లక్షలు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా విదేశాలలో చదవాలనుకునే విద్యార్థులు తమ తల్లిదండ్రులపై ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం పొంది ఉన్నత విద్యను అభ్యసించవచ్చన్నారు. కావున ఈ పథకానికి అర్హతగల ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా విదేశీ విద్యను పొందాలని కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ వాటర్ లూ లో ఎం.ఎస్ (ఈసిఈ) విద్యను అభ్యసిస్తున్న చదువుల సింధూజ తల్లితండ్రులు రమేష్ బాబు దంపతులకు కలెక్టర్ రూ.35,18,152/-ల నమూనా చెక్కును జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, మాజీ కేంద్ర మంత్రి డా. కిల్లి కృపారాణి, బి.సి.కార్పొరేషన్ కార్య నిర్వాహక సంచాలకులు ఆర్.గడ్డెమ్మ, జిల్లా బి.సి.సంక్షేమ అధికారి ఇ.అనూరాధ, ఇతర అధికారులతో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి.సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి.చంద్రపతి రావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : వైసీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 16వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎటువంటి వివక్షత లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు వలన సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అండగా నిలిచి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వినతుల ద్వారా స్వీకరించారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కౌన్సిలర్ పోతనపల్లి గీత హరి, వైస్‌చైర్మన్లు బొర క్రిష్ణారావు, మీసాల సురేష్‌బాబు, కౌన్సిలర్లు సప్ప సింహాచలం, మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల రావు, తహశీల్దార్ మధుసూధనరావు, కాశీబుగ్గ సి.ఐ శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు ఎస్.రమేష్ రవి, తూముల శ్రీనివాసరావు, బడగల బల్లయ్య, పోతనపల్లి హరిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : టీడీపీ మండల, గ్రామ స్థాయి నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. శుక్రవారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో అచ్చెన్నాయుడుకు వివిధ నియోజకవర్గల నుంచి వచ్చి కలిసిన నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ముఖ్యంగా యువతకు, మహిళలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించండన్నారు. వైసీపీ నాయకులు ఏపి రంగంలో మోసాలు చేస్తున్నారో ప్రజలకు తెల పాలని, అధికార పార్టీ బెదిరింపులకు భయపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు మండలం చిన్నబమ్మిడి పంచాయతీ సుబ్బా రావుపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నేతింటి అప్పలస్వామి మాతృమూర్తి నారాయణమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి ఎరువుల దుఖాణాలపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం కొత్తపల్లి గ్రామంలోగల పలు ఎరువుల దుఖాణాలపై శుక్రవారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎటువంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా అక్రమంగా, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గ్రామానికి చెందిన కోరాడ తారకేశ్వరరావు వద్ద నుంచి రూ. 31.340లు విలువగల 30 బస్తాల ఎరువులు, తంగుడు చంద్రభూషణగుప్త వద్ద రూ. 23.718లు విలువ చేసే 26 బస్తాల ఎరువులు అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు విజిలెన్సు సిఐ పి. సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విజిలెన్స్ హెచ్‌సీ కెల్లి అప్పలనాయుడు, స్థానిక వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావులు ఉన్నారు. అయితే విజిలెన్స్ ఎస్పీ ఎ.సురేష్‌బాబుకు వచ్చిన పిర్యాదు మేరకు ఈ దాడులు నిర్వహించామని ఆయన తెలిపారు.

చిట్టేవలస పంచాయతీ సమస్యలు పరిష్కరిస్తా...

టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల చిట్టేవలస పంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పంచాయతీ ప్రజలు సబ్ కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదు మేరకు ఆయన శుక్రవారం స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్‌లతో కలిసి చిట్టేవలస పంచాయతీ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించలేదని, గ్రామాల్లో సీసీరోడ్డు, డ్రైనేజీలు లేవని, అలాగే ఇల్లులేని కుటుంబాలు చాలా ఉన్నాయని ఎవ్వరికి చెప్పినా పట్టించుకోవటం లేదని గ్రామస్థులు సబ్‌కలెక్టర్‌కు తెలిపారు. అయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపతిరావు రమణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్‌అదాలత్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశం మేరకు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి నెల రెండవ శనివారం అనగా 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయడానికి కృషి చేయాలని న్యాయవాదులను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా కోరారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేయటంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమైనదని న్యాయవాదులు కక్షిదారులను వారి వారి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కారం చేయటానికి సంసిద్ధులు చేయగలరన్నారు. కావున న్యాయవాదులందరూ జాతీయ లోక్ అదాలత్ కు సహకరించి ఎక్కువ సంఖ్యలో కేసులు ప్రధానంగా సివిల్ కేసుల్లో రాజీ అవడం వల్ల ఆస్తి తగాదాల్లో కుటుంబంలో బంధాలు గట్టిపడే అవకాశం ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులందరి మధ్య సామరస్య భావాలు ప్రేమ ఆప్యాయత నెలకొల్పే అవకాశం సివిల్ కేసులో రాజీ అవటం ద్వారా కలుగుతుందని, కావున ముఖ్యంగా ఎక్కువగా సివిల్ కేసులు లోకదాల లో రాజీ కావడానికి ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెజ్జిపురపు ఫల్గుణ రావు, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి అన్నెపు భువనేశ్వర రావు, గవర్నమెంట్ న్యాయవాది వినయ్ భూషణ్, సీనియర్ న్యాయవాదులు పొన్నాడ వెంకట రమణారావు, పీవీ రమణ దయాళ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-కంచిలి : మండలంలోని పలువురు దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. కంచిలి భవిత కార్యాలయం వద్ద జడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి, ఎంపీపీ దేవదాస్ రెడ్డి, ఎంఈఓ శివరాం ప్రసాద్ ల చేతుల మీదుగా వీటిని అందజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి 23 ఉపకరణాలు వచ్చాయని వీటిని అర్హులైన దివ్యాంగులకు అందజేయడం జరిగిందన్నారు. దివ్యాంగ విద్యార్థులకు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందిస్తుందని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బరి తెగింపు... కొండను మింగేశారు!

విశాలాంధ్ర-పలాస: దీపం ఉండగానే... ఇళ్లు చక్కబెట్టుకోవాలనే చందంగా కొంత మంది భూకబ్జాదారులు ఎక్కడికక్కడ ప్రభుత్వ భూములు, కొండలను కబ్జా చేసి సొంతం చేసుకుంటూ అమ్మకాలు జరుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఇళ్ల స్థలాలకు గిరాకీ పెరడంతో రాజకీయ ముసుగులో భూ కబ్జాదారులు బరి తెగించి కబ్జాలకు పాల్పడుతున్నారు. డి పట్టా భూములు, ప్రభుత్వ కొండ భూములు జిరాయితీ భూములుగా మారిపోతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇటీవల మున్సిపాలిటీ పరిధి నెమలి నారాయణపురం గ్రామ పరిధిలో సర్వే నెం.280/4లో 1.56 ఎకరాల కొండ పొరంబోకు (జిలుగురుమెట్ట) భూమిని భూ కబ్జాదారులు కేవలం వారం రోజుల్లోనే నామ రూపాలు లేకుండా చదును చేసి ప్రక్కనే ఉన్న రియల్ ఎస్టేట్ భూముల్లో కలిపేసి ప్లాట్లుగా విభజించి అమ్మకాలు చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. దీని విలువ సుమారు 5 కోట్ల రూపాయలుంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రెవిన్యూ, మైనింగ్ అధికారులు కొండ స్థలాన్ని పరిశీలించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వెళ్లిపోయారు. అయినా వారి హెచ్చరికలు బేఖాతర్ చేస్తూ తమకు అధినాయకుడు అండగా ఉండగా ఏం చేయలేరనే ధైర్యంతో యాదేచ్ఛగా ఆ స్థలాలు అమ్మకాలు చేసేందుకు ముందుకు రావడం గమనార్హం. గతంలో జిలుగురుమెట్ట ప్రాంతంలో వెదురుచెట్లు, రాళ్లతో నిండి ఉండేది. జాతీయ రహదారికి అతి సమీపంలో ఉన్న ఈ కొండ పోరంబోకుపై భూ బకాసురుల కన్ను పడింది. వెంటనే సమీపంలో ఉన్న జిరాయితీ భూముల్లో లేఆవుట్లు వేసి అందులో కొండ పోరంబోకు భూమిని కలిపేందుకు పక్కా ప్రణాళిక వేశారు. కేవలం వారం రోజుల్లోనే మొత్తం కొండనంతా చదును చేసి రియల్ ఎస్టేట్‌లో కలిపేశారు. ఈ సమాచారం రెవిన్యూ, మైనింగ్ అధికారులకు తెలియడంతో కొండ ప్రాంతానికి వచ్చి పరిశీలించి హెచ్చరికలు జారీ చేసి వెళ్లిపోయారు. వెంటనే కొండ నుంచి బయట పడిన వెదుళ్ళు, చెట్లను ఫెకిలించి వాటిని దహనం చేసి ప్లాట్లుకు అనుకూలంగా మార్చేశారు. ఇంతా జరుగుతున్న రెవిన్యూ అధికారులు గాని, మైనింగ్ అధికారులు గాని వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యమేమిటో తెలియాల్సి ఉంది.

బస్సు యాత్రకు ఘన స్వాగతం



విశాలాంధ్ర-శ్రీకాకుళం : ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలుచేయాలని కోరుతూ ప్రత్యేక హోదా సాధన సమితి, యువజన, విద్యార్థి సంఘాలు హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన సమరయాత్ర (బస్సు యాత్ర)కు వామపక్ష, యువజన, విద్యార్థి సంఘాలు శ్రీకాకుళంలో ఘన స్వాగతం పలికారు. జనవరి 25న హిందూపురంలో మొదలై వివిధ జిల్లాల మీదుగా బస్సుయాత్ర ప్రయాణించి శుక్రవారం సాయంత్రానికి శ్రీకాకుళం నగరంలోకి చేరుకుంది. ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్‌బాబు, శివారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర, లెనిన్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాము, రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్నకుమార్, అశోక్, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భూషణ్, భాస్కర్‌లతో పాటు జేఏసీ నాయకులు బుల్లి రాజు, నాసర్జి, చైతన్య, సుభాణి, నాగభూషణ్, రాజేశ్ బృందానికి స్థానిక డే అండ్ నైట్ కూడలి వద్ద స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఇలిసిపురం జంక్షన్ వరకు ర్యాలీగా బయలుదేరారు. ఈసందర్భంగా జాన్సన్‌బాబు, శివారెడ్డి, పరుచూరి రాజేంద్ర, లెనిన్‌బాబులు మాట్లాడుతూ ప్రత్యేక హోదాతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని, ప్రత్యేక హెూదాతోపాటు విభజన హామీలు అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మోడీ చెంతకు చేరడం సిగ్గుచేటని, 5కోట్ల ఆంధ్రుల మనోభావాలను, హక్కులను మోడీకి పణంగా పెడితే సహించేది లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఎన్నికలు ఉన్నందునే కర్నాటకలోని వెనుకబడిన ప్రాంతానికి నిధులు విడుదల చేశారని, మరి ఆంధ్ర రాష్ట్ర ప్రజల విభజన హామీల్లో భాగంగా వెనుకబడిన ప్రాంతాలకు బీజేపీ ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కడపంలోని స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, పోలవలరం ప్రాజెక్టు నిర్మాణానిక నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి వలసల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హక్కుల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రత్యేక హెూదా విభజన హామీలు సాధించే వరకు మరిన్ని పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. యుగంధర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాపర సుందర్‌లాల్, ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు, ప్రత్యేక హెూదా సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. నర్సునాయుడు, చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.మురళి, కె. శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, సీపీఐ నగర కార్యదర్శి, సహాయ కార్యదర్శి డోల శంకరరావు, కొమర భాస్కరరావు, ఏపీ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. రవి, మన్యం జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు కె. గోపినాయుడు, సిపిఐ నాయకులు సింతు ఎర్రయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు పి. శ్రీనివాసరావు, సంపతిరావు అర్జున్, వివిధ విద్యార్థి, యువజన ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం వండిపెట్టాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద మెను ప్రకారం రుచికరంగా వంటి పెట్టాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోగల చిన్నబమ్మిడి ఎంపీయుపీ పాఠశాలను అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజన పథకాన్ని అయన పరిశీలించి విద్యార్థులకు భోజనం మోను ప్రకారం రుచికరంగా వండి పెడుతున్నారా..అని అడిగి తెలుసుకున్నారు.

జాతీయ, రాష్ట్ర స్థాయి విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర-పలాస : ఇటీవల జాతీయ, రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం అభినందించారు. ఇటీవల అనకాపల్లిలో జరిగిన జాతీయ సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో బాలుర టీం చాంఫియన్ షిప్‌లో ద్వితీయ స్థానం, ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరులో జరిగిన రాష్ట్ర టెన్నికాయిట్ పోటీల్లో అండర్ 14లో మొదటి స్థానం సాధించారు. అలాగే బంగారు పతకం సాధించిన టీంలో పలాస ఉన్నతపాఠశాల విద్యార్థులు టి.వెంకటేష్, అండర్ 17లో తృతీయ స్థానం సాధించిన కె.ప్రవీణ్‌కుమార్, ఎల్.రాజులు ఉన్నారని పి.డి తవిటయ్య, బి.శంకరరావులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-మందస : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. శుక్రవారం మండలం అంబుగాం పంచాయతీ బొడ్లూరు గ్రామంలో చేస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలు నివారించేందుకు ఉపాధి పనులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అర్హులందరు ఉపాధి పనులు చేసుకోవచ్చని తెలిపారు.

ఎన్ని సూర్యరావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : సీనియర్ న్యాయవాది, జిల్లా బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఎన్ని సూర్యరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆంధ్రా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, ఐఏఎస్ఈ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శోభశ్రీ చేతుల మీదుగా సెయింట్పాల్ థియలాజికల్ కాలేజ్ ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని పబ్లిక్ లైబ్రరీలో గురువారం నిర్వహించిన 11వ స్నాతకోత్సవంలో ఎన్ని సూర్యరావు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ బాలల రక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం, డాక్టర్ స్టీవెన్, డాక్టర్ దేవప్రసాద్ సెయింట్పాల్ డైరెక్టర్ డాక్టర్ కేవీఎన్ పాల్ సూర్యారావు అందించిన సేవల్ని ప్రశంసించారు. ఎన్ని సూర్యరావు 2002, 2017లో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా కూడా సేవలందించారు. గత ఐదేళ్లుగా స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. 2018లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు చేతుల మీదుగా న్యాయశ్రీ పురస్కారం అందుకున్నారు. తన స్వగ్రామం వనిత మండలం గ్రామంలో షిరిడి సాయిబాబా మందిరాన్ని నిర్మించారు. ప్రతి గురువారం నిరుపేదలకు కులాలకు మతాలకు అతీతంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. లాక్ డౌన్ సమయంలో నిత్యవసర సరుకులు పేదలకు అందించారు. హైస్కూలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్థి సంఘాలకు నాయకత్వం వహించారు.

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వం ధాన్యం సేకరణలో భాగంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ పూజారివీధిలో గల రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని, డెంకివీధి, శెగిడివీధి, పూజారివీధి, బ్రహ్మణవీధులకు చెందిన రైతులు వాపోతున్నారు. ఈ మేరకు పలాస ఆర్డీవో, తహశీల్దార్, ఎడిఎ, ఎంఎవోలకు శ్రీజగన్నాధసాగరం ఆయకట్టు కాశీబుగ్గ రైతు సంఘం సభ్యులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సంతోష్‌కుమార్ పండా, కార్యదర్శి నాగరాజు పండాలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పూజారివీధి రైతు భరోసా కేంద్రంలో 955.5 ఎం.టి ధాన్యం సేకరించేందుకు నిర్ణయించారని, దీని పరిధిలో పలాస మరియు పారసాంబ గ్రామాలుండగా సుమారు 442 ఎకరాలకు గాను 292 మంది రైతులు ఇకెవైసి చేయించుకున్నారని తెలిపారు. కాగా ఇప్పటి వరకు పారసాంబ గ్రామానికి చెందిన 16 మంది రైతుల వద్ద 109.2 ఎం.టి ధాన్యం సేకరించారని, పలాస రెవిన్యూ గ్రామం నుంచి ఇప్పటి వరకు ఒక బస్తా ధాన్యం కూడా సేకరించలేదని వాపోయారు. ఈ విషయమై పలాసకు చెందిన రైతులు ఆర్‌బికె ఇన్‌చార్జీలను కలిసి ధాన్యం పంపించేందుకు షెడ్యూల్ వేయమని కోరగా పూజారివీధి ఆర్‌బికెలో టార్గెట్ అయిపోయిందని చెప్పడంతో ఆందోళన చెందుతున్నామని అన్నారు. 318 ఎకరాల గల పలాస రెవిన్యూ గ్రామం నుంచి ఒక బస్తా ధాన్యం కూడా సేకరించకుండా టార్గెట్ ఎలా ముగిసిందో అర్ధం కావడంలేదని రైతులు పోతున్నారు. ఇప్పటికైనా రైతుల శ్రయస్సును దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

పార్టీ కార్యక్రమాలపై సమీక్ష

క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలతో మాజీ ఎమ్మెల్యే కలమట...

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ నిరంకుస పాలన ,వైఫల్యాలను ప్రజలు కు వివరించాలని పాతపట్నం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వేంకట రమణ కోరారు.శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలతో సమావేశమయ్యేరు, పండించే ధాన్యాన్ని అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు వంశధార ప్రాజెక్టులో నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేరు అని మాజీ ఎమ్మెల్యే కలమాట అన్నారు, పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేమి ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమం ఇంకా ముందుకు సాగాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఇంచార్జి అజయ్ కుమార్ అయిదు మండలాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ టైర్లు, బ్యాటరీ చోరీ

విశాలాంధ్ర-జలుమూరు : వెలుసోదలో బుధవారం రాత్రి ట్రాక్టర్ టైర్లు, బ్యాటరీతో పాటు డీజిల్ దొంగతనం చేశారు. బాధితులు గొల్లంగి రమణారావు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం దమ్ము చేసిన అనంతరం సాయంత్రం ట్రాక్టరును పొలం వద్ద ఉంచి ఇంటికి చేరుకున్నారు. గురువారం ఉదయం పొలంకి వెళ్లి చూడగా ట్రాక్టర్ వెనుక టైర్లు రెండు, బ్యాటరీ కనిపించలేదు. ఎస్‌ఐ పారినాయుడు క్లూస్ టీమ్ను తీసుకొని ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

అధికార లాంఛనాలతో పోలీసు జాగిలం "ఝాన్సీ"కి అంత్యక్రియలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా పోలీసుశాఖలో పోలీసు జాగిలంగా సమర్ధవంతంగా పనిచేసి, వృద్ధాప్యంతో పోలీసు జాగిలం "ఝాన్సీ" శుక్రవారం సహజ మరణం పొందినట్లుగా ఎస్పీ జి ఆర్ రాధిక తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ఆధ్వర్యంలో మృతిచెందిన ఝాన్సీ అంత్య క్రియలను ఆర్మ్ పోలీస్ మైదానం శ్మసానవాటికలో అధికార లాంఛనాలతో పోలీసుశాఖ నిర్వహించి, నివాళులర్పించారు.

పోలీసు డాగ్ "ఝాన్సీ" లబ్రడార్ జాతికి చెంది 2009 సం.లో జన్మించిందని, హైదరాబాద్ ఇంటిలిజెన్సు సెక్యూరిటీ విభాగంలో శిక్షణ పొందిందన్నారు. అనంతరం జిల్లాకు వచ్చి సుమారు 10 సం.లు పోలీసుశాఖకు సేవలు అందించి, గత ఏడాది ఏప్రిల్ నెలల్లో రిటైర్ అయ్యింది. ముఖ్యమైన, అతి ముఖ్యమైన వ్యక్తులు జిల్లాకు విచ్చేసినపుడు పోలీసుశాఖ చేపట్టిన తనిఖీల్లో ఝాన్సీ చురుకుగా పాల్గొనేదన్నారు. ప్రేలుడు పదార్థాలను, భూమిలో దాచిన బాంబులను గుర్తించుటలో విశేషమైన గుర్తింపు పొందిందన్నారు. గతంలో విశాఖపట్నంలో జరిగిన రేంజ్ పోలీసు డ్యూటీ మీట్లోను కాకినాడ, తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీసు డ్యూటీ మీట్లో ప్రతిభకనబరిచి ఉన్నతాధికారులు మన్ననలు పొందింది. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో ఏజెన్సీ ప్రాంతాల్లో మందుపాతర్లు, ప్రేలుడు పదార్థాలను గుర్తించేందుకు చేపట్టిన తనిఖీల్లో కీలకపాత్ర పోషిందన్నారు. గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసులు చేసే విన్యాసాలలో ఝాన్సీ పాల్గొని, ప్రత్యేక ఆకర్షణగా నిలిచేదన్నారు. ఈ డాగ్‌కు హ్యాండ్లర్‌గా ఎఆర్ హెచ్సి కె.అదినారాయణ వ్యవహరించేవారన్నారు. అధికార లాంఛనాలతో పోలీసుశాఖ నిర్వహించిన అంత్యక్రియల్లో డిఎస్పీ డి.ప్రసాద్‌రావు, ఆర్‌ఐలు ప్రదీప్, ఉమామహేశ్వర రావు డాగ్ హ్యాండలర్స్ కె.అదినారాయణ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాక బహుమతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 2021-22 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో, మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను, ప్రశంస పత్రాలను కోత మహాలక్ష్మి అప్పన్న మోరియల్ వాలంటీరి ఆర్గనైజషన్ ప్రతినిధులు అందజేశారు. కోత.అప్పోజీ సన్యాసమ్మ మెరిట్ అవార్డ్స్ క్రింద పదవతరగతిలొ వరుసగా 5 వేలు,3 వేలు,2వేలు రూపాయల నగదు జ్ఞాపిక, ప్రశంస పత్రమును బేవర.లావణ్య (577), భాగవత్తుల.సాయిప్రణీత్ (566), చక్క.అనిత (560)లకు అందజేశారు. లమ్మత నారాయణమ్మ చిన్నయ్య మెరిట్ అవార్డ్ను బాలికల్లో వల్లభ.పావని (542), కొండల.కావ్య (539), వాడ్రేవు జాస్మిన్(535)ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి కింద ఒక్కరికి 2వేలు చొప్పున్న అందజేశారు. ఈ అవార్డ్స్ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుల, కార్యదర్శులు కొత మధుసూదనరావు, కోత.ధర్మారావు,పాల్గొన్న ఈ సమావేశానికి పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం వీరభద్రరావు, తూట భాస్కరరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల.రామకృష్ణ, కోత సతీష్, స్థానిక సర్పంచ్ ప్రతినిధి మార్పు.నాగభూషణం, కోటపాడు సర్పంచ్ కోత.ఇందిరా, వాడరేవు ప్రసాద్, అందవరపు నాగేశ్వరావు, రామకృష్ణ, మోహనరావు విద్యార్థుల తల్లీ దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో పాక్షికంగా పాడైన దేశనాయకుల విగ్రహాలను పునరుద్దరణ చేసే భాద్యతను వైస్సార్సీపీ నాయకులు సంస్థ సభ్యులు కోతసతీష్, పొందల.రామకృష్ణ భుజాలపై వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్స్ : వీసీ

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 2023 - 24 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సును ప్రారంభించనున్నట్లు వీసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం డిగ్రీ తో కలువుకొని నాలుగేళ్ల కోర్సును ప్రారంభిస్తున్నామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్క అంబేద్కర్ యూనివర్సిటీకి మాత్రమే ఈ కోర్సు మంజూరు చేశారన్నారు. ఈ మేరకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ ను వర్సిటీకి ఇచ్చారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సును ప్రారంభించేందుకు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ఎన్సిటిఈ అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఈ కోర్సుకు సంబంధించిన సిలబస్ ను ఎన్సీఈ ఆర్టీ రూపొందిస్తుంది అన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. నాలుగేళ్లలో అకాడమిక్ సబ్జెక్టుతో పాటు ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన సిలబస్ ను చదవాల్సి ఉంటుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానం అమల్లో భాగంగా ఈ కోర్సును ప్రవేశ పెట్టారన్నారు. 2030 సంవత్సరం తర్వాత డి ఈ డి, బీఈడీ కోర్సులను పూర్తిగా నిలివివేసే అవకాశం ఉందన్నారు. ఇంటర్మీడియట్లో ఆర్ట్స్ కోర్సులు చేసినవారు బిఏ తో కలువుకొని బీఈడీ 4వేల డిగ్రీ ఇంటర్మీడియట్లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివిన విద్యార్థులు బీఎస్సీతో కలుపుకొని బీఈడీ 4000 డిగ్రీ ఇస్తామని చెప్పారు. వర్సిటీకి నాకు గుర్తింపుతో పాటు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ఉండడం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఓసి ఇవ్వడంతోనే నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు మంజూరు అయిందన్నారు. ఉపాధ్యాయ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ కోర్సులో చేరడం వల్ల ప్రయోజనం ఉంటుందన్నారు.

లా కోర్సుల గుర్తింపునకు బీసీఐ వర్చువల్ పరిశీలన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలోని మహాత్మా జ్యోతిరావు పూలే న్యాయకళాశాలలో నిర్వహిస్తున్న ఎల్.ఎల్.బి కోర్సు గుర్తింపునకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) శుక్రవారం వర్చువల్ విధానములో పరిశీలించింది. బీసీఐ సభ్యులు జూమ్ లింకులో న్యాయ కళాశాలలోని మౌలిక సౌకర్యాలను, కోర్సు నిర్వహణ తీరును పరిశీలించారు. తరగతి గదులను, లైబ్రరీ, మూక్ కోర్టు గది తదితర వాటిని పరిశీలించారు. 2022-23 విద్యా సంవత్సరంలో లా కోర్సుల్లో ప్రవేశానికి ప్రభుత్వం లాసెట నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించింది. అయితే ఈ రెండు అడ్మిషన్ కౌన్సిలింగ్లో అంబేద్కర్ యూనివర్సిటీ పేరు లేకపోవడంతో లా సెట్ రాసిన విద్యార్థులు నిరాశ చెందారు. దీంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావులు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి బి సి ఐ అధికారులు సంప్రదించారు. దీనిపై బీసీఐ అధికారులు వర్చువల్ విధానంలో పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలో మూడో విడత కౌన్సెలింగ్ లోనైనా, స్పాట్ అడ్మిషన్ లోనైనా లా సీట్లు భర్తీ అయ్యే అవకాశం ఉందని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు చిన్న బమ్మిడి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఏలూరు పెద్ద వేగిలో ఈనెల 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలకు చిన్న బమ్మిడి ఎంపీయుపీ పాఠశాలోకు చెందిన విద్యార్థులు ఆల లిఖిత, ముద్దాడ షర్మిలలు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .భానుమూర్తి శుక్రవారం తెలిపారు. వీరు ఎన్నికపట్ల పాఠశాల సిబ్బంది, పీఈటీ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందిస్తూ గెలుపుతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ కేశవరావు, ఐ. వరహాలు, పి. షణ్ముఖరావు, పీఈటీ అనంత్, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కళాతపస్వి మృతికి నివాళి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగు సినీ పరిశ్రమలో సాంప్రదాయ సాంస్కృతిక సాహిత్య చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన దర్శకులు కళాతపస్వి కె.విశ్వనాథ్ మృతిపట్ల స్థానికులు పలువురు దిగ్భ్రాంతి చెందారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర మ్యూజికల్ & డాన్స్ అకాడమీ చిన్నారులు నృత్య నీరాజనాలు అర్పించి నివాళి తెలిపారు.

హెల్మెట్ ధరించండి... ప్రాణాలు రక్షించుకోండి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు రక్షించుకోవచ్చని ఇలా ధరించకపోవడం వల్లే కొన్ని వందల మంది రోడ్డు ప్రమాదాల మరణిస్తున్నారని ట్రాఫిక్ ఎస్ఐ లు లక్ష్మణరావు, వెంకట్రావు తెలిపారు. వినూత్న తరహాలో ఫ్లెక్సీలు ద్వారా ప్రచారం నిర్వహించేందుకు ట్రాఫిక్ డిఎస్పీ ఆదేశాల మేరకు ఈ ఫ్లెక్సీలు ప్రధాన కూడలి లు వద్ద ఇవి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలో భాగంగా హెల్మెట్ ధరించడం తప్పనిసరినీ, దీన్ని తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. వాహన దారులను అవగాహన కల్పించారు. ట్రాఫిక్ లో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించిన యెడల ప్రమాదాలు కొంత నివారించగలుగుతామని ట్రాఫిక్ సిబ్బందికి వాహనదారులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెలు మేకలకు 22 వేల పి.పి.ఆర్ టీకాలు లక్ష్యం

ఇన్‌చార్జ్ పశు వైద్యాధికారి అనిల్ కుమార్

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల పరిధిలో 12 వేల గొర్రెలకు, 10 వేల మేకలకు పి.పి.ఆర్ టీకాలు వేయడం లక్ష్యంగా నిర్ణయించినట్లు ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి పారిసెల్లి అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు మెళియాపుట్టి మండలం గల లింగుపురం గ్రామంలో పి.పి.ఆర్ టీకాల కార్యక్రమాన్ని శ్రీరామకృష్ణ గొర్రెల, మేకలు పెంపకందారుల సంఘం అధ్యక్షుడు దుక్క బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ టీకాల కార్యక్రమం ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగుతుందని, నాలుగు పశువైద్య బృందాలతో ఈ టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈసారి టీకాలతో పాటు గొర్రెలు, మేకలఅన్నింటికీ చెవిపోగులు వేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీరామకృష్ణ గొర్రెలు పెంపకదారుల సంఘఉపాధ్యక్షులు శేషగిరిరావు, డైరెక్టర్లు కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, పాపారావు, జీవాల పెంపకదారుడు సిమ్మయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనే లక్ష్యం

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం తొగరం పంచాయతీ పరిధిలోని ఇసుకలపేట గ్రామంలో రూ.90 లక్షల రూపాయలతో బి టి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రోడ్డు కనెక్టివిటీ మెరుగుకు చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. మండలలలో ప్రతి పంచాయతీల్లోనూ ప్రతి గ్రామం సర్వాంగ సుందరంగా రూపు దిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని ఏపీ శాసనసభాపతి తమ్మినేని అన్నారు. గడిచిన మూడున్నరేళ్ల గా దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పి ఎ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డీసీ ఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సర్పంచులు ఎంపీటీసీలు దశరథ, సైలాడ దాసు నాయుడు, చిలకలపల్లి సురేష్, కుటికుప్పల సన్యాసిరావు, టి రామారావు, వసంత, గురుగువెల్లి చలపతి, తోగరం వైస్ సర్పంచ్ అశోక్ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ మున్సిపాలిటీ 11వ వార్డుకు చెందిన పేద బ్రాహ్మణ కుటుంబానికి జై జగన్నాథ్ ఒడియా బ్రాహ్మణ సంఘం సభ్యులు స్థానిక శివాలయంలో శుక్రవారం రూ 10,000 సహకారం అందజేశారు. నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన అమ్మాయికి ఈనెల 9వ తేదీన వివాహ నిమిత్తము తమ సంఘం ఆధ్వర్యంలో నగదు సహకారము అందజేసినట్లు బ్రాహ్మణ సంఘ కార్యదర్శి బాబురావు పండ తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు రాఘవ పండ, సంతోష్ కుమార్ పండ, ప్రసాద్ పాత్రో, ఈశ్వర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం జింకిభద్ర గ్రామంలో ఇటీవల సహజ మరణం పొందిన పండి సోమేశ్వరరావు, రంగోయి భీముడు కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద 10వేల రూపాయలు చొప్పున శుక్రవారం అందజేశారు. మిగతా బీమా సహాయం మొత్తం త్వరలో ఆయా నామినిల బ్యాంక్ అకౌంట్‌లలో జమ కానుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తామాడ పద్మావతి, ఉపసర్పంచ్ సాహుకారి జానకి రావు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలి

ఆపస్ జిల్లా కోశాధికారి సోమేశ్వరరావు

విశాలాంధ్ర-కవిటి: టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలని ఆపస్ జిల్లా కోశాధికారి నర్తు సోమేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని గొండ్యాలపుట్టుగ గ్రామంలోని ఆర్ఎస్ఎస్ భవనంలో ఆపస్ (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం) మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎంటీఎస్ టీచర్స్(2008) వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆపస్ జిల్లా ఉప అధ్యక్షులు ఆనింగి నాగేశ్వరరావు, తెప్పల రవి, సత్యానంద్, దశ లింగరాజు, తెప్పల రమేష్, శాంతారావు, సందీప్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-జలుమూరు : మండలం రామయ్య వలసలో రేపు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కార్యాలయ సిబ్బంది విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఈ కార్యక్రమం మొదలవుతుందని తెలియజేశారు. స్థానికంగా ఉన్న నేతలు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మండలంలో కీర్తిపురం, బాలక్రిష్ణాపురం, ధర్మపురం, బొడ్డబాళి తదితర గ్రామాల రైతుల విజ్ఞప్తితో వై.సి.పి నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ శుక్రవారం తహశిల్దార్ ఎస్.గురు ప్రసాద్‌ను కలిసి చర్చించారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసే క్రమంలో తరలింపు ప్రక్రియను వేగవంతం చేయ్యాలని కోరారు. పలువురు రైతులు ధాన్యాన్ని దగ్గర్లోని మిల్లుకు తరలించేసారు, ఆన్‌లైన్ విధానంలో చోటు చేసుకున్న మార్పుల నేపధ్యంలో ఆ ధాన్యం అక్కడే ఉండిపోగా, మరికొందరికి చెందిన ధాన్యం కేటాయించబడ్డ మిల్లులకు చేరిపోతుండటంతో ఆయా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ సమస్యను సాయిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తక్షణం ప్రారంభించాలని ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎమ్పీపి కారంగి మోహనరావు, వి.ఆర్.ఓ ఉప్పాడ రాజు, సాలిన డిల్లీరావు, సల్ల దేవరాజ్ తదితరులతో కలిసి సాయిరాజ్ రెవిన్యూ అధికారులను కోరారు.

మామిడి శ్రీకాంత్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ కు రెండెళ్ల పధవికాలం పొడించిన సీఎం జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎన్‌పేట మండలి కూడలి కోవిలాం జంక్షన్ నుంచి యంబరాం గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఎల్ఎన్‌పేట, యంబరాం గ్రామాల్లో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసారు. జడ్‌పిటీసీ కిలారి త్రినాధులు,ఎక్స్ సర్పంచ్ కిలారి వెంకటరమణ అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం జై.జగన్ జై శ్రీకాంత్ అన్న అంటు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఏం సాధిస్తామని లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు.ప్రతిపక్ష నాయకుడు కుమారుడు పాదయాత్రలో 100నుండి 150మంది జనం మాత్రమే పాల్గొంటున్నారని శ్రీకాంత్ విమర్శించారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు కిలారి వెంకటరమణ, గేదెల శ్రీనివాసరావు,బైరి ఆనందరావు, కాగితపల్లి అర్జునరావు,గేదెల లీలాంద్రి, బుక్క చంద్రరరావు, విశ్వేశరరావు, కిలారి ప్రసాధరావు, మనోజ్, కొల్ల అన్నాంనాయుడు,పైల తవిటినాయుడు, కొర్ను అప్పన్న, ముద్దాడ రఘుపతినాయుడు, దాలెప్పడు, తదతర మండల నాయుకులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వై.సి.పి పాలనలో ప్రతీ కుటుంబానికి ఎదో ఒక సంక్షేమ పథకాన్ని అందివ్వడం ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందని మున్సిపల్ ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధి మహిళా స్వయంసహాయక సంఘాల సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 7వ వార్డ్ నుండి వెంకటేశ్వర సంఘం, 21వ వార్డ్‌కు చెందిన రాఘవేంద్ర సంఘం, 23వ వార్డ్‌కు చెందిన దీప సంఘం, 20వ వార్డ్‌కు చెందిన పాతాళేశ్వర, భవాని సంఘాల సభ్యులతో సమావేశమైయ్యారు. మెప్మా సిబ్బంది సౌజన్యంతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయా సంఘాల సభ్యులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న వైస్సార్ ఆసరా, సున్నావడ్డీ, రుణమాఫీ, వైస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా ప్రతీ ఒక్క కుటుంభానికి కనీసం మూడు నుండి నాలుగు పథకాలు అందుతున్నాయని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందని తెలియజేసారు. మహిళ సాధికారత విషయంలో ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలతో సాగుతున్నారని, తద్వారా లబ్ధిపొందిన వారు సక్రమంగా వినియోగించుకోవాలని , అర్హత కలిగియుండి ఇప్పటికీ లబ్ధి పొందని వారు సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పరిపాలన సౌలభ్యం కోసం మూడు రాజధానుల ఆవశ్యకతను మహిళ సభ్యులకు వివరించారు.

అలరించిన చిన్నారి కూచిపూడి నృత్యం

విశాలాంధ్ర-ఆమదాలవలస : నియోజకవర్గ పరిధి కాలపర్తి గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న గ్రామదేవత ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్య క్రమాలు చిన్నారి అన్విత బగాది చేసిన కూచి పూడి నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టు కుంది. ఆద్యాంతం ప్రేక్షకులను ఆకట్టుకునే నూర్చి ప్రద ర్శన చేయటంతో పలువురు అభినందించారు. హైదరాబాదుకు చెందిన 9 ఏళ్ల అన్విత కాలపర్తిలో ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అహుతులను కట్టిపడేసేయ్. జాతర మహోత్సవంలో ఆమె నృత్యంలో భాగంగా రామచంద్రయ జానకి నాయక ఒంటి గీతం అలరించాయి. చిన్నారిని గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు.

గౌతు శిరీష పరామర్శ

విశాలాంధ్ర-పలాస: మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డు రాజపురం గ్రామానికి చెందిన తాలబద్ర అప్పలస్వామి గత కొద్దిరోజులుగా హృదయ సంబంధ సమస్యతో బాధపడుతు శస్త్ర చికిత్స జరిగి కోలుకుంటున్న విషయం తెలుసుకొని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్చార్జి గౌతు శిరీష పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా శిరీష చేతులమీదుగా రూ.10వేలు ఆర్థిక సహకారం చేసారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన ననపల కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, పట్టణ అధ్యక్షులు నాగరాజు, గాలి కృష్ణ, నవీన్, సూర్యనారాయణ,జోగ మల్లేశ్వరరావు, గోళ్ళ చంద్రరావు పాల్గొన్నారు.